TGTEL/25/A3750


... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1  సంచిక 09  ప్రింటర్ : గుండూర్ శ్యామ్ .  శనివారం 22 నవంబర్ 2025  వెల 4:00

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.






## వ్యక్తుల ఎజెండాతో సాగడం వలన ముదిరాజ్ జాతి తీవ్రంగా నష్టపోయింది

**నిజాయితి, హైదరాబాద్ :**
వ్యక్తిల ఎజెండాతో ముందుకు పోవడం వలన రాష్ట్రంలోని ముదిరాజ్ జాతి తీవ్రంగా నష్టపోయిందని, వ్యక్తుల ఎజెండా పక్కకు పెట్టి జాతి ఎజెండాతో ముందుకు వెళితే జాతి అభివృద్ధి చెందుతుందని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. హైదరాబాదులోని టూరిజం ప్లాజాలో బుధవారం జరిగిన ముదిరాజ్ అకిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్ జాతిని చూపించి, జాతిని ఉపయోగించుకుని, వ్యక్తుల ఎజెండా వలన నేడు తీవ్రంగా ముదిరాజు జాతి నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యక్తుల ఎజెండా పక్కనపెట్టి జాతి ఎజెండాతో ముందుకు పోయేందుకు అందరూ ఏకం కావడం శుభపరిమానమని అన్నారు. ప్రభుత్వం ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం దాని పరిధిలో అందరూ పని చేసేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఐక్య కార్యాచరణ తో కమిటీ వేసి ఆ కమిటీ రూపొందించిన జాతి ఎజెండాతో పోరాటం చేయడానికి తాము పూర్తిగా సహకరిస్తామని అన్నారు. ఉమ్మడిగా పోరాటం చేస్తే ఉమ్మడి ఎజెండా రూపొందించుకుంటే ఉమ్మడిగా ప్రభుత్వం వద్దకు వెళితే బీసీ %శా% ఎందుకు రాదని అన్నారు. వ్యక్తి ఎజెండా ఇప్పటికీ ఆగం ఆగం చేసిందని ఈ వ్యక్తి ఎజెండాలను అంతం చేసి ఉమ్మడిగా ముందుకు వచ్చేందుకు పూర్తిగా మద్దతిస్తామని, త్వరలోనే తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి దీనిపై పూర్తిస్థాయిలో చర్చించి రాష్ట్రంలోని జాతి అభివృద్ధి కోసం, జాతి శ్రేయస్సు కోసం, జాతి సంక్షేమ కోసం కలిసి పనిచేస్తామని అన్నారు. గ్రామీణ స్థాయిలో ముదిరాజ్ జాతి జరిగిన నష్టం పట్ల ఆందోళనలతో ఉందని తెలిపారు.

తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు గారి అధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో కోలి సమాజ్ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం ముదిరాజ్, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, అందె బాబాయ్య ముదిరాజ్, ఐఎఎస్ రిటైర్డ్ అధికారులు జగన్మోహన్ ముదిరాజ్, దినకర్ బాబు ముదిరాజ్, సీనియర్ ముదిరాజు నాయకులు ఉప్పరి నారాయణ ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, సంజీవ ముదిరాజ్, బీమా లక్షమన్ ముదిరాజ్, మద్దెల సంతోష్ ముదిరాజ్, నిజ్జని రమేష్ ముదిరాజ్, రెడ్డి శ్రీను ముదిరాజ్, డాక్టర్ ప్రతిభా లక్ష్మి ముదిరాజ్, దీపిక ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, ఉప్పరబొయి రంజిత్ ముదిరాజ్, పుల్ల రాజేశ్వర్ ముదిరాజ్, పుట్ట బాలరాజు ముదిరాజ్, కోట్ల పుష్పలత, దమ్మీగారి కనకయ్య ముదిరాజ్, ముదిరాజ్ భూమి పత్రిక ఎడిటర్ జయప్రకాష్ ముదిరాజ్, అనిల్ కుమార్ ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

### చట్టబద్దతో కూడిన 42 % రిజర్వేషన్ కై

## కొవ్వత్తుల ప్రదర్శన



**నిజాయితి, జడ్చర్ల :**
జడ్చర్ల మున్సిపల్, ఎంఆర్ఓ ఆఫీసు దగ్గర, సిగ్నల్ గడ్డ, ధర్నా చౌక్‌లో బీసీ జెఏసి, బీసీ జాగృతి సేన, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చట్ట బద్ధతతో కూడిన 42% రిజర్వేషన్ లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కొవ్వొత్తుల నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముడా డైరెక్టర్ జడ్చర్ల నియోజకవర్గం తెలంగాణ ఉద్యమనేత యం శ్రీకాంత్ బీసీ జేఏసీ కన్వీనర్ బూర్గుపల్లి కృష్ణ యాదవ్, నడిమింటి శ్రీనివాస్, ప్రణీల్ చందర్, మాజీ సర్పంచ్ రేణుక, తెలుగు సత్యయ్య, బాగి కృష్ణయ్య, కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్, వెంకటేష్, జహంగీర్ పాషా, సురభి విజయ్ కుమార్, శివ రాములు, రాములు, చెన్నయ్య, విజయ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

### ఇప్పటి వరకు నా జీవితంలోనే అత్యంత మరుపురాని క్షణం

**నిజాయితి, న్యూఢిల్లీ :**
ఇప్పటి వరకు నా జీవితంలోనే అత్యంత మరపురాని క్షణం అని ఎమ్మెల్యే రామ్ ఘడ్ అసెంబ్లీ ఎమ్మెల్యే శతీష్ యాదవ్ వెల్లడించారు. మన ప్రజల నాయకురాలు బెహన్‌జీ హృదయం పూర్తిగా నిర్మలమైనది, తల్లిలా ప్రేమ, కొద్దిగా మందలింపు, భవిష్యత్తులో ఇంకా మంచి పని చేయాలనే సూచనలు, తన వాళ్ల పై శ్రద్ధ, అపారమైన ప్రేమ, ఆశీర్వాదయఅన్నీ ఒక పెద్ద అక్కలాగా! మొదటిసారి ఇంత దగ్గరగా కలుసుకున్నాను, చాలా మాటలు మాట్లాడాను, ఎంతో ఆశీర్వాదం లభించింది, భవిష్యత్తులో మరింత జోష్-జనూన్‌తో పని చేయడానికి కొత్త ఉత్సాహం వచ్చింది!



అని నిన్న బెహన్‌జీని కలిసిన అనంతరం ఉల్లాసమై స్వరంతో తనకు కలిగిన అత్యంత మధురమైన క్షణాలను చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌ల బదిలీలు.. ఆ జిల్లాలకు కొత్త ఎస్పీలు..




**నిజాయితి, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పరిపాలనలో కీలక మార్పు జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వుల మేరకు.. ప్రభుత్వం ఏకంగా 32 మంది ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీల్లో భాగంగా.. ఏడీజీ (పర్సనల్)గా చౌహాన్, సీఐడీ డీఐజీగా పరిమిళా నూతన్, తెలంగాణ నార్కొటిక్ ఎస్పీగా పద్మ నియమితులయ్యారు. అదేవిధంగా.. నాగర్‌కర్నూలు, మహబూబాబాద్, ఆసిఫాబాద్, వికారాబాద్, ములుగు వంటి జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా వైభవ్ గైక్వాడ్‌ను నియమించారు.
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో పెను మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 32 మంది ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు వెంటనే అమలులోకి వచ్చేలా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు... పరిపాలనలో పారదర్శకత, సమర్థత లక్ష్యాలుగా ఈ బదిలీల ప్రక్రియ చేపట్టారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత... పోలీస్ శాఖలో వ్యవస్థాగత మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ భారీ స్థాయిలో బదిలీలు జరిగాయి. పాత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారని భావించిన లేదా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఒకే చోట ఎక్కువ కాలం పనిచేసిన అధికారులను ఈ బదిలీల్లో భాగంగా కీలక స్థానాల నుంచి మార్చడం జరిగింది. ఈ బదిలీల ద్వారా పలువురు యువ, డైనమిక్ అధికారులకు జిల్లాల్లోనూ, నగరంలోని కీలక విభాగాల్లోనూ బాధ్యతలు అప్పగించారు.

2వ పేజీలో

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కల సాకారం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



- గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసింది
- ఏ గ్రామాన్ని చూసినా నేటికీ ఇందిరా గాంధీ గారు ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తున్నాయి
- ఈ రోజు పోతన్ పల్లి మరియు కోటకదిర గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు.

**నిజాయితి, మహబూబ్‌నగర్ :**
మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పోతన్ పల్లి, కోటకదిరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని గౌరవ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ రోజు పోతన్‌పల్లి, కోటకదిర గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోందని. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని, నేటికీ ఏ గ్రామాన్ని చూసినా నాడు ఇందిరా గాంధీ గారు ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి" అని అన్నారు.
పోతన్ పల్లిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి మొత్తం 118 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 78 ఇండ్లు నిర్మాణం పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్ల డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తన కృషి ఆగదని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. అంతకుముందు పోతన్ పల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంద్ర, డిసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, ఖాజా , శేఖర్ రెడ్డి, మైబు, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి స్థానిక అధికారులు, లబ్ధిదారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఓటమితో.. బీఆర్ఎస్‌కు పట్ట పగలే చుక్కలు కనపడుతున్నాయి: మంత్రి శ్రీధర్ బాబు

**నిజాయితి, హైదరాబాద్ :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఆర్థిక ఆరాచకానికి పాల్పడిందని ఆరోపించారు. లీజ్ భూములను ఫ్రీహోల్డ్‌గా మార్చే విధానంపై కేటీఆర్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని.. ఇది కేవలం కన్వర్షన్ ఫీజు మాత్రమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి తర్వాత బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు కనిపిస్తున్నాయని వ్యంగ్యంగా అన్నారు. ఇదే విషయంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని.. కేటీఆర్

2వ పేజీలో

## తెలంగాణలో ఐపిఎస్‌ల బదిలీలు.....

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమైన నియామకాలు..
ఈ బదిలీలలో భాగంగా.. పోలీస్ శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించారు. చౌహాన్ కి అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ పర్సనల్) వంటి అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించడం జరిగింది. రాష్ట్రంలోని హై-ప్రొఫైల్ కేసుల దర్యాప్తు బాధ్యతలు చూసే క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) డీఐజీగా పరిమిళా నూతన్ ని నియమించారు.
శాంతిభద్రతల నిర్వహణలో అత్యంత ముఖ్యమైన స్థానాల్లో మార్పులు ఇలా ఉన్నాయి. మహేశ్వరం డీసీపీగా నారాయణ రెడ్డి, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై దృష్టి సారించే తెలంగాణ నార్కొటిక్ ఎస్పీగా పద్మ, నాగర్‌కర్నూలు ఎస్పీగా సంగ్రామ్ సింగ్ పాటిల్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ఖార్గే, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖితాపంత్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా, నగరంలో కీలకమైన హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా వైభవ్ గైక్వాడ్, ములుగు ఎస్పీగా సుధీర్, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, వనపర్తి ఎస్పీగా సునీత, మల్కాజిగిరి డీసీపీగా శ్రీధర్.

పోలీస్ శాఖలో కొత్త ఉత్సాహాన్ని నింపి.. పరిపాలనలో జవాబుదారీతనాన్ని పెంచడానికి ఈ మార్పులు దోహదపడతాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ బదిలీల పరంపర స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సజావుగా.. నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## జూబ్లీహిల్స్ ఓటమితో... బీఆర్ఎస్‌కు పట్టపగలే.....

కేటీఆర్ పరిస్థితి అదేనని విమర్శించారు. కేటీఆర్ వ్యాపారవేత్తలను బెదిరించడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు.
తెలంగాణలో అధికార మార్పిడి జరిగిన తర్వాత కూడా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరు మారడం లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా.. పరిశ్రమల విధానం (ఇండస్ట్రియల్ పాలసీ), భూముల కన్వర్షన్ అంశాలపై కేటీఆర్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు, కేటీఆర్ ఆలోచనల్లో ప్రజలు ఎన్నిసార్లు బుద్ధి చెప్పినా మార్పు రావడం లేదని ఆవేశపడ్డారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, రాష్ట్ర ఖజానాను ఆర్థిక అరాచకం వైపు నెట్టిందని.. అడ్డగోలుగా అప్పులు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై కేటీఆర్ పనిగట్టుకుని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. భూముల కన్వర్షన్ (లీజ్ భూములను ఫ్రీహోల్డ్‌గా మార్చడం) విషయంలో కేటీఆర్ చేస్తున్న విమర్శలను మంత్రి శ్రీధర్ బాబు చీల్చిచెండాడారు. అసలు విషయం ఏమిటంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే లీజు భూములను ఫ్రీహోల్డ్‌గా మార్చడానికి జీవోలు తీసుకొచ్చిందని ఆయన వివరించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది కేవలం ఆ జీవోల అమలు మాత్రమేనని స్పష్టం చేశారు. "కేటీఆర్ చెప్పేది 30 శాతం భూమి విలువ కాదు. అది కేవలం కన్వర్షన్ ఫీజు మాత్రమే. లీజు భూములకు, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధం లేకుండా కేటీఆర్ అబద్ధాలు చెప్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక భూములు కన్వర్షన్ అయ్యాయి. అప్పుడు లేని రాజకీయం ఇప్పుడు ఎందుకు చేస్తున్నారు?" అని మంత్రి ప్రశ్నించారు. ఈ కన్వర్షన్‌కు, భూమి విలువకు ముడిపెట్టి కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, ఇది చాలా తప్పుడు విధానమని అన్నారు. 'హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా మార్చకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్‌కు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి' అంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సొంత భూములు ఉన్నవారు కన్వర్షన్ చేసుకోవచ్చునని.. దీనిపై కేటీఆర్ గాలి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితోనే పారిశ్రామిక విధానాలను అమలు చేస్తోందని.. దీనికి అడ్డుపడితే చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను బెదిరించి ఆపాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకుల తీరును మంత్రి తప్పుబట్టారు.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఘాటు విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "పచ్చకామెర్లు వచ్చిన వ్యక్తికి ప్రపంచమంతా పచ్చగానే కనిపిస్తుంది. ఇప్పుడు కేటీఆర్ పరిస్థితి కూడా అలాగే ఉంది," అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజల పాలన కంటే ఫామ్ హౌస్ పాలనే ఎక్కువగా నడిచిందని ఆరోపించారు. కేటీఆర్ చేస్తున్న విమర్శలకు సరైన ఆధారం లేదని.. అందుకే ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. 'కేసీఆర్ ఇంట్లో లాగా, రేవంత్ రెడ్డి ఇంట్లో అందరికీ రాజకీయ పదవులు లేవు కదా' అని చురక అంటించారు. మంచి పనులు చేస్తున్న తమ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని.. వ్యాపారవేత్తలను బెదిరించడం కేటీఆర్‌కు తగదని కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా కేటీఆర్ బుద్ధి మారడం లేదన్నారు.



# హిడ్మా ఎన్‌కౌంటర్ పై దేశవ్యాపిత చర్చ.....

- హిడ్మా ఎన్కౌంటర్ పై దేశవ్యాపిత చర్చ
- మోస్ట్ వాంటెడ్ హిడ్మపై 1 .80 కోట్ల రివార్డ్ , భార్యపై 50 లక్షలు
- విజయవాడలో పట్టుకొని మారేడుమిల్లి అడవుల్లో కాల్చారని ఆరోపణ
- ఇది రాజ్యహింసలో భాగంగా జరిగిన హత్యగా విమర్శలు

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మడవి హిడ్మాను పోలీసులు ఎన్కౌంటర్ చేయటంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతుంది. గతంలో ఏ మావోయిస్టు పార్టీ నాయకుడికి జరగనంత ప్రచారం , చూపనంతా సానుభూతి హిడ్మా పట్ల చూపడంపై అధికారవర్గాలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి .. పార్టీలోని అత్యంత చురుకైన నాయకుడిగా ,ఇంకా ఎంతో భవిష్యత్ ఉన్న యువనేతగా, పెద్దగా చదువు రాకపోయినా ఐదు భాషలమీద పట్టు సంపాదించిన దిట్టగా, కార్యశూరుడుగా ,లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే గురితప్పని వేటగాడిగా అతి తక్కువ కాలంలోనే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు %ొ% అతి ముఖ్యమైన బెటాలియన్ కు కమాండర్ గా వ్యవహరిస్తున్న హిడ్మా ఎన్కౌంటర్ పట్ల రాజకీయ పార్టీలు స్పందించాయి .ఇది భూటకపు ఎన్కౌంటర్ అని హత్యను ఖండించాయి%ొ%నిరాయుధులను పట్టుకొని కాల్చారని ఇది అత్యత ఘరామైన,దారుణాతి దారుణమైన రాజ్యహింసగా పేర్కొంటున్నాయి.. మావోయిస్టు పార్టీని 2026 మార్చి నాటికి లేకుండా చేస్తామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటన చేసిన నేపథ్యంలో ఆపరేషన్ కగర్ పేరుతో జరుగుతున్న ఈ పోలీస్ కుంబింగ్ వల్ల మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. పార్టీ కోలుకొని విధంగా నష్టపోయింది.. అనేక మంది పార్టీ సైద్ధాంతిక విధానాలపట్ల విభేదించి ప్రభుత్వం ముందు లొంగిపోయారు %ొ%మరి కొంతమంది అదే ఆలోచనతో ఉన్నారని వార్తలు వస్తున్నాయి%ొ% మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లోజులకోటేశ్వరరావుతో సహా అనేకమంది ముఖ్య నేతలను భద్రతా దళాలు మట్టుబెట్టాయి..దీంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగింది .. ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కేంద్ర కమిటీ సభ్యులు మరణించిన వారిలో ఉన్నారు .. దీంతో నక్సలిజాన్నిలేకుండా చేస్తామని కేంద్ర హోమ్ మంత్రి ప్రకటన నెరవేరుతున్నట్టుగా భావిస్తున్నారు. భూమి, భుక్తి విముక్తి కోసం సాగుతున్న ఈ పోరాటంలో చేతినిండా పని కడుపునిండా తిండి, ఉండటానికి ఇల్లు లేకుండా మావోయిస్టులను అంతమొందించడం పాలకులకు సాధ్యమవుతుందా అనే ప్రశ్నలు కూడా ఈసందర్భంలో తలెత్తుతున్నాయి ఎన్కౌంటర్ల పేరుతో మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి వేస్తున్నారనే విమర్శలను పాలకవర్గాలు మూటకట్టుకుంటున్నాయి ..గ్రేహాండ్స్ పోలీసులు. భద్రతా దళాలు చేస్తున్న దారుణ మారణకాండను కొనసాగుతున్నారని వివిధ రాజకీయ పార్టీలు ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు ఖండిస్తున్నారు. ఈ దారుణ ఎన్కౌంటర్లను , పట్టుకొచ్చి కాల్చివేయడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తున్నారు .. అదే సందర్భంలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు అవకాశం ఇవ్వాలని అందుకోసం కొంత సమయం అవసరమని చెబుతున్నప్పటికీ అదేం లేకుండా రాజ్యం తమ చేతిలో ఉందని , వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ నక్సల్ కార్యకలాపాలను మట్టు పెట్టాలని చూస్తున్న పాలకుల వైఖరిపై గళాలు విప్పుతున్నారు %ొ%సుక్మా జిల్లాలోని పుల్వార్తి గ్రామంలో హిడ్మా ఆయన భార్య రాజే అంత్యక్రియలకు నిర్బంధాలను లెక్క చేయకుండా వందలాది మంది గిరిజనులు తరలి రావడమే ఇందుకు నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి..
ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన జరగకుండా ,పేదల చేతుల్లోకి భూమి రాకుండా ,తినడానికి తిండి ,చేసుకోవాడనికి పని కల్పించకుండా ప్రజలను నిర్బంధాల ద్వారా అణిచివేస్తామంటే కుదిరే పనికాదు ..అందరికి తిండి ,బట్ట ,ఉండేందుకు ఇల్లు గల పరిస్థితులు నెలకొనాలి %ొ%ఎవరో కొందరు పెట్టుబడిదారులు ,బహుళజాతి సంస్థలకు దోచిపెట్టేందుకు మొత్తం అడవులను ఖాళీచేయిస్తమెంటే కుదిరే పని కాదు %ొ%అంతే కాకుండా అడవి పెత్తనం గిరిజనులదే ..ఆమేరకు రాజ్యాంగం ప్రజల నుంచి మరో రూపంలో ప్రతిఘటన వస్తుంది %ొ%ఇది ఇక్కడే కాదు ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న సత్యం.

# పులివెందుల మాజీ సీఐ శంకరయ్యను సర్వీసు నుంచి తొలగింపు



పులివెందుల మాజీ సీఐ శంకరయ్య సర్వీసు నుంచి తొలగింపు
పులివెందుల మాజీ సీఐ శంకరయ్యను సర్వీసు నుంచి తొలగిస్తూ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబుకు శంకరయ్య లీగల్ నోటీసులు పంపారు. సీఎం తనపై చేసిన ఆరోపణల వల్ల పరువునష్టం వాటిల్లిందని నోటీసుల్లో పేర్కొన్నారు. వివేకా హత్య జరిగిన రోజున శంకరయ్య పులివెందుల సీఐగా ఉన్నారు.




## బీహార్ ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమిలో తీవ్ర సంక్షోభం

### కాంగ్రెస్ నాయకత్వం, వ్యూహాలపై మిత్రపక్షాల బహిరంగ విమర్శలు
### కూటమి పనితీరుపై జేఎంఎం, శివసేన, ఎస్పీల తీవ్ర అసంతృప్తి
### కాంగ్రెస్ తన వైఖరి మార్చుకోవాలని భాగస్వామ్య పక్షాల డిమాండ్
### కూటమి భవిష్యత్తుపై నెలకొన్న తీవ్ర అనిశ్చితి

**నిజాయితి, అచ్చంపేట :**
బీహార్ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం 'ఇండియా' కూటమిలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఓటమి తర్వాత కాంగ్రెస్ నాయకత్వం, కూటమి అనుసరించిన వ్యూహాలపై భాగస్వామ్య పక్షాలు బాహాటంగానే ప్రశ్నలు సంధిస్తున్నాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూటమి నుంచి వైదొలిగే అంశాన్ని కూడా పరిశీలిస్తుండటంతో కూటమి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

బీహార్ ఎన్నికలకు ముందే సీట్ల పంపకాల్లో తమను పక్కన పెట్టారని ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఆరోపిస్తూ కూటమి నుంచి బయటకు వచ్చింది. తమను కేవలం జూనియర్ భాగస్వాములుగా చూస్తున్నారని, సమాన గౌరవం ఇవ్వడం లేదని జేఎంఎం నేతలు విమర్శిస్తున్నారు.

మరోవైపు, బీహార్ ఫలితాలు కూటమికి ఒక మేల్కొలుపు కావాలని శివసేన (యూబీటీ) వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ పార్టీ కొన్ని రాష్ట్రాల్లో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్లే నష్టం జరిగిందని, మిత్రపక్షాలతో సరైన సమన్వయం లోపించిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. కూటమిలో తీవ్రమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు.
ఇక, బీహార్‌లో ఒంటరిగా పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయమే సరైందని తాజా పరిణామాలతో స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పార్టీ సంస్థాగత విధానాలను ప్రక్షాళన చేయాలని, పారదర్శకమైన నిర్ణయాలు తీసుకోవాలని మిత్రపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

రాజకీయ విశ్లేషకుల ప్రకారం, ఇది ఇండియా కూటమికి ఒక నిర్ణయాత్మక ఘట్టం. నాయకత్వ సంక్షోభంలో ఉన్న కూటమిలో కొనసాగాలా? లేక సొంత మార్గం చూసుకోవాలా? అనే దానిపై ప్రాంతీయ పార్టీలు ఆలోచిస్తున్నాయి. మొత్తం మీద, బిహార్ ఓటమి ఇండియా కూటమిలో ఒక పెద్ద గుర్తింపు సంక్షోభాన్ని సృష్టించింది.

# వాహనదారులకు జిల్లా ఎస్‌పి సూచనలు

**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
నాగర్ కర్నూల్ జిల్లాలో శీతాకాలం తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం రాత్రి వేళల్లో పొగ మంచు పేరుకుపోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున,ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గారు తెలిపారు..

### టూ వీలర్ వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

1. స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి
2. హై బీమ్ వాడకండి లోభీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి
3. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి
4. రిఫ్లెక్టివ్ జాకెట్లు స్టిక్కర్లు వాడుకోవాలి
5. సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్తపడాలి రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది
6. టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి
7. రాత్రి తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి . ఈ సమయాల్లో పొగ మంచు తీవ్రత ఎక్కువ
8. గ్లౌజ్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది

### ఫోర్ వీలర్ డ్రైవర్లు




### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. ఫాగ్ లాంప్స్ లేదా లోభీం లైట్లు మాత్రమే వాడాలి
2. వేగం తగ్గించి నెమ్మదిగా జాగ్రత్తగా నడపాలి
3. ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువ దూరం ఉండాలి
4. డిఫాగర్ ఉపయోగించాలి విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి
5. హజార్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి
6. పొగ మంచు లేదా కరువు ప్రాంతాల్లో ఓవర్టేక్ చేయరాదు
7. లైన్ మార్కింగ్ లు మరియు రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి
8. వైపర్స్,లైట్లు,బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి
9. సడన్ బ్రేకులు లేదా మలుపుల వద్ద వేగాన్ని నివారించాలి

### సాధారణ సూచనలు

1. ముందుగానే ప్రయాణం ప్రారంభించండి తొందర పడవద్దు
2. హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి
3. రోడ్డు సూచనలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి
4. విజిబులిటీ చాలా తక్కువగా ఉంటే సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి

శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు జాగ్రత్త పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ గారు సలహాలు సూచనలు చేస్తున్నారు ప్రజల భద్రతే మా లక్ష్యం అని ఈ సందర్భంగా ఋయన వివరించారు.

# ఇసుక పర్మిషన్ పట్టాల్యాండ్‌కు, ఇసుక తీస్తున్నది దుందుబి వాగులో



**నిజాయితి, నాగర్‌కర్నూల్**
**తక్షణమే దుందుబి వాగు నుండి తీస్తున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి - బిఎస్పీ డిమాండ్.**
ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండలం, దాసర్లపల్లి ఇసుక రీచ్ ను సందర్శించడం జరిగింది. ఇ కార్యక్రమంలో అచ్చంపేట్ అసెంబ్లీ ఇంచార్జ్ ఉల్వర కృపానందం, జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, మాజీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృథ్వీరాజ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ఒక ఎకరా పది గుంటల పట్టా భూమికి పర్మిషన్ తీసుకుని, పట్టా భూమిలో ఇసుక తీయకుండా దుందుభి వాగులో ఇసుక తీయడాన్ని బిఎస్పీ నాయకులు తీవ్రంగా ఖండించారు. దుందుభి వాగులో ఇసుక తీయడానికి అనుమతులు ప్రభుత్వం ఇవ్వలేదు కదా అనీ ప్రశ్నించ్చారు. ప్రభుత్వం పర్మిషన్ ఒక దగ్గర ఇస్తే, ఇంకో దగ్గర ఇసుక తీస్తుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఉదయం 6 నుండి రాత్రి 6 వరకూ ప్రభుత్వం అనుమతి ఇచ్చి - రోజుకు అందాద 15 టిప్పర్లకు అనుమతి ఇస్తే ఒకే రాత్రిలో 40 -50 టిప్పర్లు ఎలా ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చిన, ఆచరణలో అది సాధ్యం అవ్వలేదని విమర్శించారు. కానీ వాణిజ్య అవసరాల కోసం మాత్రమే పెద్ద పెద్ద టిప్పర్ లలో ఇసుకను తరలిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక అచ్చంపేట్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ లు తక్షణమే స్పందించి ప్రభుత్వ అనుమతుల మేరకే ఇసుకను రవాణా అయ్యేట్లు చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సీఎం సొంత నియోజకవర్గం ఐన అచ్చంపేట్ లో ఇసుక అక్రమ రవాణా జరగడం ఏంటని నిలదీశారు. జిల్లా అధికారులు స్పందించకపోతే రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్లను రోడ్లపై ఎక్కడికి అక్కడ ఆపి, అధికారులను రాత్రి వేళల్లో రోడ్లపైకి రప్పిస్తామని అన్నారు. తదనంతరం ఉప్పునుంతల మండల తహసీల్దార్ సునీత గారికి వినతిపత్రం సమర్పించారు.
ఇ కార్యక్రమంలో బిఎస్పీ అచ్చంపేట అసెంబ్లీ నాయకులు కుందేటి రవి, నాయకులు మడుపు నాగేష్, హర్ష, శ్రీను, శేషు, సాయి, నాగరాజు, రాంచందర్, రామకృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ప్రాంతంలో గంజాయి సాగు కలకలం.!




● పెరటి తోట మాదిరి గంజాయి మొక్కల పెంపకం. ● ఎందు గంజాయి దొరకక పోవడంతో విత్తనాలు కొనుక్కొని నాటిన యువకుడు. ● తనతోపాటు గంజాయి బానిసలకు విక్రయం. ● పల్కపల్లి గ్రామంలో వెలుగులోకి. ● మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ.

**నిజాయతి, నాగర్‌కర్నూల్ :**
సీఎం రేవంత్ రెడ్డిపుట్టిన ప్రాంతంగా అచ్చంపేట పేరుంది. అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామంలో గంజాయి పెరటి సాగు కలకలం రేపింది. గ్రామానికి చెందిన నాగనులు మధు అనే యువకుడు గంజాయి మత్తుకు అలవాటు పడి మార్కెట్లో అధిక ధరలకు గంజాయి కొనలేక, హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో గంజాయి విత్తనాలను కొనుగోలు చేసి తన సొంత ఇంటి పెరట్లోనే మొక్కలు పెంచుకున్నాడు. తాను వినియోగించడంతోపాటు ఇతరులకు కూడా గంజాయి విక్రయించేవాడు ఈ తంతు గత రెండేళ్లుగా జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ పోలీస్ శాఖలు గుర్తించలేకపోయాయి. గురువారం రాత్రి కచ్చితమైన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి తనిఖీ చేయగా నాగనూలు మధు అనే యువకుడు తన పెరటిలో సుమారు 18 గంజాయి మొక్కలను గుర్తించారు.

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం నిర్లక్ష్యం వహిస్తూ మొద్దు నిద్రలో ఉన్న ఎక్సైజ్ శాఖను పట్టించుకోకపోవడంతో నాగర్ కర్నూల్ జిల్లాలో గంజాయి, ఆల్ఫాజూలం విక్రయాలు బాహాటంగా జరుగుతున్నాయని సామాన్యులు బాహాటంగా విమర్శిస్తున్నారు. నిత్యం కళ్ళు దుకాణాలు, మద్యం దుకాణాలు, బెల్టు దుకాణాల నుంచి వచ్చే ముడుపులను లెక్కబెట్టుకోవడంలోనే బిజీగా ఉన్నారని సామాన్యులు మండిపడుతున్నారు. సుమారు రెండేళ్లుగా పెరటి మొక్కల మాదిరి గంజాయి సాగు చేస్తున్నా ఎక్సైజ్ శాఖ తెలియకపోతుందా అని ప్రశ్నిస్తున్నారు. ఖచ్చితమైన సమాచారంతో అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్, మరో ఎస్ఐ సుధీర్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ లో మహేష్ మల్లేష్ వెంకట్ నాయక్ పంచాయతీ సెక్రెటరీ బాలరాజు రెవెన్యూ సిబ్బంది బృందం దాడులు చేయగా ఐదు కిలోల బరువు గల 18 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సద్దాం హుస్సేన్ తెలిపారు.

# జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:


## టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్




**నిజాయతి, నాగర్‌కర్నూల్ :**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (%ఔజీఖీ%) తరుపున జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కి, అలాగే నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి కి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ నిరంతరం చేస్తున్న కృషిని వివరించేలా, అనేక కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ తక్షణ జోక్యం కోరారు.
ఫెడరేషన్ నాయకులు పేర్కొన్న ప్రధాన సమస్యలు:
● ఇండ్ల స్థలాల కేటాయింపు:
ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించాల్సి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదులో వేలాది జర్నలిస్టులకు స్థలాలు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తాజా తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికి వచ్చిన నేపథ్యంలో, జర్నలిస్టులకు కొత్తగా సమగ్రమైన విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ మరియు మండల స్థాయిల్లో నివాస సౌకర్యం లేక జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను వివరించారు.
● అక్రిడిటేషన్ కార్డులు:
గత ఏడాదిన్నర కాలంగా తాత్కాలిక స్టిక్కర్లతోనే విధులు నిర్వహించాల్సి వస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది జర్నలిస్టులకు పర్మినెంట్ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, రాష్ట్ర మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

● హెల్త్ కార్డులు పనిచేయకపోవడం:
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40 వేల హెల్త్ కార్డులను కార్పొరేట్ ఆసుపత్రులు స్వీకరించకపోవడం వల్ల జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కంట్రిబ్యూషన్ మొత్తం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.
● జర్నలిస్టులపై దాడులు – హై పవర్ కమిటీ ఏర్పాటు:
ఇటీవలి కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నందున, పోలీస్, రెవెన్యూ, న్యాయ, సమాచార, జీఏడీ శాఖల సమన్వయంతో హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి కేసులను వేగంగా పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే ఉన్న జీ.ఓ అమలులోకి రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ పరిధిలో త్రైపాక్షిక కమిటీలను చురుకుగా నడపాలని సూచించారు.
జిల్లా స్థాయి ఫెడరేషన్ ప్రతినిధులైన: జిల్లా అధ్యక్షులు: చక్కెర రామచంద్రయ్య. జిల్లా కార్యదర్శి: %బూ/ణ% బాదం పరమేశ్వర్ లిసభ్యులు: మల్లికార్జున్ సాగర్, బి,కురుమయ్య, పంగిడి చెరువు వెంకటస్వామి, మల్లేష్, రమేష్

# నాగర్‌కర్నూల్‌లో బ్యాంక్ అధికారులతో ఎంపీ మల్లు రవి సమావేశం.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపై దృష్టి




**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులతో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు సమావేశమై కీలక సూచనలు చేశారు. పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించే దిశగా బ్యాంకులు ముందుకు రావాలని కోరారు.

యువత ఆర్థికంగా ముందుకు సాగేందుకు రుణాల ప్రదానం కీలకమని, అందుకు బ్యాంకులు సులభ రుణాల మంజూరు ప్రక్రియను కొనసాగించడంతో పాటు, అర్హులైన యువతకు ప్రత్యేక మార్గదర్శకత ఇవ్వాలని ఎంపీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశలో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

యువతను చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, సేవా రంగం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రోత్సహించేలా ప్రత్యేక రుణ పథకాలను అందుబాటులోకి తేనికి చర్యలు తీసుకుంటామని బ్యాంకు అధికారులు ఎంపీకి హామీ ఇచ్చారు.

నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు అన్ని శక్తులతో కృషి చేస్తామని, యువత అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఎంపీ డాక్టర్ మల్లు రవి గారు తెలిపారు.

# ఈనెల 26న సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం

## ఉత్సవ మూర్తుల పల్లకి సేవ, ఊరేగింపు.

### - వ్యవస్థాపక ధర్మకర్త భూదానం జీ.వి. సుబ్బారావు.



**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 26న బుధ వారంనాడు సుబ్రహ్మణ్యం షష్టి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజల అనంతరం శ్రీ వల్లి, దేవసేనతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణమహోత్సవం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త భూదానం జి.వి.సుబ్బారావు తెలిపారు.ఆయన మాట్లాడుతూ తమ స్వగృహం శ్రీనగర్ కాలనీ నుండి దేవాలయం వరకు ఉదయం 9 గంటలకు స్వామి వార్ల పల్లకిసేవ, ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమం మేళ తాళాలు,చంద్రకల్ చిడుతల భజన బృందం, సుబ్రహ్మణ్య మహిళల కోలాట బృందం నృత్యాలతో, భజన బృందం వారి భజనలతో, భక్తులతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేకంగా అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పూజలు మరియు కళ్యాణం లో పాల్గొన్న భక్తులు ఆలయ పూజారి నర్వ వెంకటేశ్వర శర్మను నేరుగా లేదా సెల్ నెంబర్ లో 9505403907 సంప్రదించాలన్నారు. జన్మ రిత్యా ఆశ్లేష నక్షత్రం ఉన్నవారు, కళ్యాణం కానివారు, సంతానం కానీ దంపతులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొనాలని కోరారు.కళ్యాణోత్సవం అనంతరం పాల్గొన్న భక్తులందరికి సామూహిక అన్న ప్రసాద పంపిణీ ఉన్నట్టు ఆయన తెలిపారు.

# ఉత్సాహంగా మత్స్యకార దినోత్సవం



**నిజాయితి, తెల్కపల్లి :**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఈరోజు మత్స్యకార భవనంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు, మత్స్యకార మహిళలు, యుకులు అధిక సంఖ్యలో పాల్గొని "జై మత్స్యకార" నినాదాలు చేస్తూ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉత్సాహంగా ఒకరికొకరు పరస్పం కేకు ముక్కలను తినిపించుకుని ఆనందలో మునిగి తేలారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతంగా నిర్వహించుకునే విధంగా భాగస్వామ్యం వహించిన యువకులు, మహిళలు ప్రతి మత్స్యకార కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షులు బొమ్మసాని సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులు జంగం సత్యనారాయణ, డైరెక్టర్లు ఎత్తపు రవి, బొమ్మసాని శివ, ఎత్తపు శ్రీనివాసులు, భాషమోని సుశీలమ్మ, కటికర్ల కిష్టమ్మ, సభ్యులు భాషమోని బాలయ్య, రాములు బొమ్మసాని లింగయ్య బొమ్మ సాని రాముడు ఎత్తపు లాలు భాష మౌని శివ వాటర్, కటికర్ల శీను, కటికర్ల ఆంజనేయులు, భాష మోని సత్యనారాయణ ఎత్తపు శివ ఎంగిరెడ్డి రాము, బొమ్మ సాని కృష్ణ బతికే రమేష్, ఎత్తపు లింగం, యువత సాయిరాం, రమేష్, వెంకటేష్, కళ్యాణ్, అనిల్, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A3750
నిజమే నిజాయితి
https://nijamenijayithi.com
తెలుగు దిన పత్రిక

శనివారం, 22 నవంబర్ 2025

## సింగరేణిలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు

# సిఎం రేవంత్ భారీ శుభవార్త..

## ఇక నుంచి వారు పర్మినెంట్



**నిజాయితి, హైదరాబాద్ :**
సింగరేణి సంస్థలో తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న 1,258 మంది ఉద్యోగులకు శుభవార్త. సీఎండీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు.. వీరి సర్వీసును క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ఈ ఉత్తర్వులు ఉద్యోగులకు అందనున్నాయి. భూగర్భ గనుల్లో 190 రోజులు లేదా ఉపరితలంలో 240 పనిదినాలు పూర్తిచేసిన వారు కేటగిరీ-1 జనరల్ అసిస్టెంట్లుగా శాశ్వత ఉద్యోగులుగా నియమితులు కానున్నారు. అత్యధికంగా రామగుండం-2 ఏరియాలో 303 మంది లబ్ధి పొందనున్నారు. కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు.. యాజమాన్యం ఉత్తర్వుల జారీని వేగవంతం చేసింది.

తెలంగాణ రాష్ట్రంలోని మణుగూరు, కొత్తగూడెం, రామగుండం వంటి వివిధ బొగ్గు గనుల ప్రాంతాల్లో తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు శుభవార్త. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) సంస్థలో పనిచేస్తున్న 1,258 మంది తాత్కాలిక ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేయడానికి సిద్ధమైంది. సింగరేణి సంస్థాపరమైన ఆదర్శాలకు అనుగుణంగా, తాత్కాలిక ఉద్యోగుల సుదీర్ఘ కాలాపు సేవలను గుర్తించి, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

సంస్థ సీఎండీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు.. ఈ సర్వీసు క్రమబద్ధీకరణ ప్రక్రియకు సంబంధించిన సర్క్యులర్‌ను జీఎం (పర్సనల్) కిరణ్‌కుమార్ సెప్టెంబర్ 24వ తేదీనే జారీ చేశారు. అయినప్పటికీ.. తాత్కాలిక ఉద్యోగులకు ఆ అధికారిక ఉత్తర్వులు చేరడం ఆలస్యం కావడంతో.. ఉద్యోగులలో కొంత ఆందోళన నెలకొంది. ఈ ఆలస్యంపై ఇటీవల జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో నాయకులు ఈ అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై యాజమాన్యం స్పందిస్తూ.. ఒకటి లేదా రెండు రోజుల్లోనే ఈ క్రమబద్ధీకరణ ఉత్తర్వులను నేరుగా సంబంధిత ఉద్యోగులకు అందజేస్తామని స్పష్టం చేసింది. ఈ హామీతో తాత్కాలిక ఉద్యోగుల ఎదురుచూపులకు తెర పడింది. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఈ ఉత్తర్వులు శనివారంలోగా ఉద్యోగులకు అందే అవకాశం ఉందని వెల్లడించారు.

సింగరేణి సంస్థ నిర్దేశించిన నిబంధనల ప్రకారం, ఈ క్రమబద్ధీకరణకు కొన్ని అర్హత ప్రమాణాలు నిర్ణయించారు. భూగర్భ గనుల్లో పనిచేసిన వారు ఏడాది వ్యవధిలో 190 పనిదినాలు పూర్తి చేసి ఉండాలి. ఉపరితల గనుల్లో లేదా ఇతర విభాగాల్లో పనిచేసిన వారు ఏడాది వ్యవధిలో 240 పనిదినాలు పూర్తి చేసి ఉండాలి. 2024 డిసెంబర్ 31 కంటే ముందు ఏదైనా సంవత్సర కాలంలో ఈ పనిదినాలను పూర్తి చేసిన ఉద్యోగుల సర్వీసు మాత్రమే క్రమబద్ధీకరించబడుతుంది.
గతంలో జనరల్ మజ్దూర్గా ఉన్న పేరును కొద్ది నెలల క్రితం జనరల్ అసిస్టెంట్గా మార్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉత్తర్వులు అందుకోనున్న ఈ తాత్కాలిక ఉద్యోగులు కేటగిరీ-1 జనరల్ అసిస్టెంట్లుగా శాశ్వత ఉద్యోగులుగా నియమితులవుతారు.
ఈ క్రమబద్ధీకరణలో సంస్థలోని దాదాపు అన్ని ఏరియాల నుంచి ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. అత్యధికంగా రామగుండం-2 ఏరియాలో 303 మంది ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించగా.. అత్యల్పంగా ఇల్లెందు ఏరియాలో ఆరుగురికి మాత్రమే శాశ్వత ఉద్యోగి హోదా లభించనుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని మొత్తం నాలుగు ఏరియాల నుంచి 66 మంది జనరల్ అసిస్టెంట్లుగా నియామక ఉత్తర్వులు అందుకోనున్నారు.

ఈ నిర్ణయం ద్వారా సంస్థలో మానవ వనరుల పటిష్టత పెరగడంతో పాటు.. తాత్కాలిక ఉద్యోగుల కుటుంబాలలో ఆర్థిక భద్రత, స్థిరత్వం ఏర్పడుతుంది. పర్మినెంట్ అయిన ఉద్యోగుల వివరాలు ఏరియాల ప్రకారం ఇలా ఉన్నాయి. కార్పొరేట్ ఏరియాలో 21, కొత్తగూడెంలో 20 మంది, మణుగూరులో 19 మంది, ఇల్లెందులో 06 మంది ఉద్యోగులు ఉన్నారు.

## పర్యాటకులకు శుభవార్త..

# సాగర్-శ్రీశైలం

## లాంచీ ప్రయాణం..

# నేడే ప్రారంభం



**నిజాయితి, హైదరాబాద్ :**
ప్రకృతి ప్రేమికులకు, పర్యాటకులకు తెలంగాణ పర్యాటక శాఖ శుభవార్త చెప్పింది. నల్లమల అడవుల అందాల మధ్య కృష్ణా నదిలో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం ఈనెల 22 నుంచి తిరిగి ప్రారంభం కానుంది అని ప్రకటించింది. 6 గంటల పాటు.. 110 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో అద్భుతమైన ప్రకృతి దృశ్యాలను ఆస్వాదించవచ్చు. టికెట్ ధరలు, ప్రయాణ వివరాలు వెల్లడించింది. అలానే మరింత సమాచారం కోసం కాంటాక్ట్ కావాల్సిన ఫోన్ నంబర్, వెబ్‌సైట్ వివరాలు ఇక్కడజజజ
పచ్చని ప్రకతి మధ్యలో.. గుట్టలు, కొండలను చుట్టేస్తూ.. చల్లగాలి ఒంటిని తాకుతుంటే.. పైన ఆకాశం.. కింద నీరు.. కనుచూపు మేర పచ్చదనం.. వీటన్నింటిని చూస్తూ నెమ్మదిగా సాగే బోటు ప్రయాణం.. ఆహా ఇది కదా స్వర్గం అనిపిస్తుంది ప్రకృతి ప్రేమికులకు. మరి మన తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి అనుభూతి పొందాలంటే.. సాగర్ నుంచి శ్రీశైలం బోటులో వెళ్లాల్సిందే. పర్యాటక శాఖ ఈ బోట జర్నీని మళ్లీ తిరిగి ప్రారంభించబోతున్నట్లు ప్రకటించింది. ఆ వివరాలు..

తెలంగాణ టూరిజం బోర్డ్ పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులకు సూపర్ న్యూస్ చెప్పింది. నల్లమల అడవుల అందాల మధ్య, కృష్ణా నదిలో బోటులో ప్రయాణించాలనుకునే వారికి ఎగిరి గంతేసే వార్త అని చెప్పవచ్చు. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు కొనసాగే లాంచీ ప్రయాణాన్ని ఈ నెల 22 నుంచి తిరిగి ప్రారంభించబోతున్నట్లు తెలంగాణ పర్యాటక శాఖ ప్రకటించింది.
ఈ బోటు జర్నీ నల్లమల అటవీ అందాలను దగ్గర నుంచి చూస్తూ.. కృష్ణా నది పరవళ్లను ఆస్వాదించేలా సుమారు 6 గంటల పాటు సాగనుంది. సాగర్ నుంచి శ్రీశైలం మధ్య దూరం 110 కి.మీ. కాగా.. బోటులో ప్రయాణిస్తే.. ఆరు గంటల్లో చేరుకుంటారు. బోటులోనే ప్రయాణికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తారు. కృష్ణా నది మధ్యలో.. బోటులో కూర్చుని.. భోజనానన్ని ఆస్వాదిస్తే వచ్చే కిక్కే వేరు అంటున్నారు పర్యాటకులు.
ప్రతి ఏడాదిలానే ఈ సంవత్సరం కూడా తెలంగాణ పర్యాటక శాఖ.. లాంచీ జర్నీని తిరిగి ప్రారంభించబోతుంది. నవంబర్ 22 నుంచి ఈ జర్నీ ప్రారంభం కాబోతుంది. దీనిలో భాగంగా నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీలో వెళ్లి రావడానికి పెద్దలకు అయితే రూ.3,250, పిల్లలకు ర.2,600 టికెట్ ధరగా నిర్ణయించారు. అలా కాకుండా కేవలం సాగర్ నుంచి శ్రీశైలం వరకు వెళ్లడానికి మాత్రమే అయితే పెద్దలకు 2,000 రూపాయలు, పిల్లలకు 1,600 రూపాయలు టికెట్ ధరగా తెలంగాణ పర్యాటక శాఖ నిర్ణయించింది.
ఈ లాంచీ ప్రయాణం నాగార్జున సాగర్ నుంచి మొదలవుతుంది. ఆ తర్వాత నందికొండ మీదుగా.. ఏళేశ్వరం, సలేశ్వరం ప్రాంతాలను దాటుతూ.. తూర్పు కనుమలు, నల్లమల అందాలను తాకుతూ సాగుతుంది. ఈ నెల 22 నుంచి.. ప్రతి శనివారం టికెట్లు బుక్ చేసుకున్న వారిని బట్టి లాంచీ ప్రయాణం ప్రారంభమవుతుంది. ఈ బోటు జర్నీప్రతి వారం అందుబాటులో ఉండాలంటే.. సోమవారం నుంచి శుక్రవారం వరకు 100 టికెట్లు బుక్ చేసుకోవాలి. అప్పుడు ప్రత్యేకంగా సాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రయాణం పర్యాటకులకు ఎంతో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తుంది.

# శుగర్ ఉన్న వాళ్లు ఊరగాయ పచ్చళ్లు తనొచ్చా..



చాలా మందికి ఊరగాయ అంటే నోరూరుతుంది. వేడి వేడి అన్నంలో మామిడి కాయ లేదా పండు మిర్చి ఊరగాయ వేసుకుని.. కాస్తా నెయ్యిని జోడిస్తే వచ్చే ఆ కిక్కే వేరప్పా. అయితే, డయాబెటిస్ ఉన్నవాళ్లు ఏది పడితే అది తినకూడదు. వాళ్లు తిండి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. మరి, షుగర్ ఉన్నవాళ్లు ఊరగాయలు తినొచ్చా?
డయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ లేదా బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగా ఉన్నప్పుడు వచ్చే వ్యాధి. ఈ రోజుల్లో జీవనశైలి కారణంగా ఈ వ్యాధి వస్తుంది. దేశంలో కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. తల్లిదండ్రులకు డయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమకు దూరంగా ఉండటం, ఊబకాయం మొదలైనవి డయాబెటిస్‌కి కారణాలు.

ఇక, షుగర్ ఉన్నవారు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే కుదరదు. ఏదైనా తినకూడనది తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతంగా పెరుగుతాయి. ఇంకా, డయాబెటిస్ రోగులకు ఓ డౌట్ ఉంటుంది. అందరు ఎంతో ఇష్టపడే ఊరగాయ పచ్చళ్లు మేం తినొచ్చా అని. ఈ విషయంలో డాక్టర్ కిరణ్ గంగా క్లారిటీ ఇచ్చారు.

ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో డయాబెటిస్ రోగులు పచ్చళ్లు తినొచ్చా, తింటే ఏమవుతుంది? రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా అన్న విషయాలపై క్లారిటీ ఇచ్చారు. షుగర్ రోగులు ఊరగాయలు తినాలనుకుంటే ఎలా తినాలో కూడా ఆయన చెప్పారు. ఆ పూర్తి వివరాలపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం.
ఆహారం రుచిగా అనిపించకపోతే.. మనలో చాలా మంది ఊరగాయను వేసుకుని తింటుంటాం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఊరగాయ అంటేనే చాలా మంది నోళ్లల్లో నీళ్లు ఊరతాయి. మామిడి, ఉసిరి, టమాటా, అల్లం, పండు మిర్చి, కాకర కాయ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పచ్చళ్లు మన ఇళ్లల్లో తయారు చేసుకుంటారు.

ఊరగాయల్లో పేగులకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉంటుందని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే, డయాబెటిస్ రోగుసు ఊరగాయలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయని నమ్ముతారు. ఇందులో నిజమెంత?
ఊరగాయలు మంచి పులియబెట్టిన ఆహారం అని డాక్టర్ అంటున్నారు. కానీ వాటిలో చాలా ఉప్పు అంటే సోడియం, నూనె ఉంటాయి. సాధారణంగా ఊరగాయలు తినేటప్పుడు.. ఇతర ఆహార పదార్థాల్లో ఉప్పు తినడం ఆపరు. దీంతో.. ఊరగాయతో పాటు ఇతర ఆహారాలు తినడం వల్ల ఎక్కువ ఉప్పును తీసుకుంటాం.

పాత రోజుల్లో అన్నం లేదా చపాతీలో ఊరగాయ తినేవాళ్లు. అయితే, ఈ రోజుల్లో చిప్స్ , పాపడ్, కూరలు, వేయించిన ఆహారాలతో పాటు ఊరగాయలు తీసుకుంటున్నారు. దీంతో, గతంలో కంటే ఎక్కువగా ఉప్పును తీసుకుంటున్నారు. దీంతో శరీరంలో ఉప్పు శాతం చాలా ఎక్కువైపోతుంది.
?ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. కానీ, చాలా మంది దీని లైట్ తీసుకుంటారు. రక్తపోటు వల్ల కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇప్పటికే రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్ వివరిస్తున్నారు.

డయాబెటిస్ ఉన్నవాళ్లు నిరంతరం ఊరగాయలు తీసుకుంటే, వారి అధిక రక్తపోటు ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది పరోక్షంగా మధుమేహ వ్యాధిగ్రస్తులను ప్రభావితం చేస్తుంది.
షుగర్ ఉన్నవారు ఊరగాయలు తినొచ్చని డాక్టర్ అంటున్నారు. అయితే, ఊరగాయ తినేటప్పుడు మిగతా ఆహారాల్లో ఉప్పు లేకుండా చూసుకోవాలని చెబుతున్నారు. దీని వల్ల ఉప్పు బ్యాలెన్స్ అవుతుందని.. ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు.

అంతేకాకుండా షుగర్ ఉన్నవారు మార్కెట్లలో దొరికే ఊరగాయల్ని అవాయిడ్ చేయాలని చెబుతున్నారు. ఇంట్లో చేసిన ఊరగాయలు తినడం మంచిదని డాక్టర్ సూచిస్తున్నారు. ఊరగాయలతో పాటు భోజనంలో ఆకుకూరలు, కూరగాయలతో చేసిన సలాడ్ ఉంచుకోవాలని చెబుతున్నారు. దీంతో సమతుల్య ఆహారం తీసున్నట్టు అవుతుంది.
మార్కెట్లో దొరికే ఊరగాయల్లో వెనిగర్, యాడెడ్ ఫ్లేవర్స్ కలుపుతుంటారు. వీటిని తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే మార్కెట్లో దొరికే పికిల్స్ తినకండి.
ఊరగాయల్ని ప్లాస్టిక్ కంటైనర్లలో నిల్వ చేయకండి. ఎందుకంటే ప్లాస్టిక్ నూనె, వాసనను శోషించుకుంటుంది. దీంతో, ప్రమాదం పెరుగుతుంది. ఊరగాయల్ని సిరామిక్, గాజు జాడీల్లో స్టోర్ చేయండి.
మీకు ఏదైనా సందేహం ఉంటే డాక్టర్‌ని సంప్రదించి ఆ తర్వాత ఊరగాయలు తినండి.
గమనికజి
ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి.



Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com